
## గురుకుల ప్రవేశ పరీక్షకు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు రూ.100 చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్‌ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## దుర్గమ్మదివేనలు ప్రజలపై మెండుగా ఉండాలి : ఎమ్మెల్యే

**నవాబుపేట డిసెంబరు 28,ప్రభాతవార్త :** గ్రామదేవత దుర్గమ్మ దివేనలను చించల్‌పేట ప్రజలపై మెండు గా ఉండాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆయన స్వగ్రామం చించల్‌పేటలో కొనసాగుతున్న దుర్గమ్మ ఉత్సవాల్లో ఆయన శనివారం పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గమాత దివేనలు గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనాదిగా జరుగుతున్న ఈ ఉత్సవాలకు మంచి విషిష్టత ఉన్నదని అన్నారు. గ్రామానికి చెందిన నాయకులు నర్సింహారెడ్డి, అనంత్‌రెడ్డి, అనంత్, వెం కట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య తదితరులు


విద్యార్థిని సాయి సుదీష్ణను అభినందిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

## రాష్ట్రస్థాయికి తాండూరు విద్యార్థిని ఎంపిక

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని తాండూరు పట్టణానికి చెందిన భాష్యం కళాశాల విద్యార్థిని సాయి సుధీష్ణ 100 మీటర్ల పరుగులో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సీఎం కప్ క్రీడా పోటీలలో తాండూరు భాష్యం కళాశాల విద్యార్థిని సాయి సుధీష్ణ 100మీటర్ల పరుగులో పాల్గొని జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించగా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా భాష్యం కళాశాల అధ్యాపక బృంధం విద్యార్థిని సాయి సుధీష్ణను, ఆమె తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం సన్మానించి అభినందించారు. కళాశాల యాజమాన్యం సభ్యులు మాట్లాడుతూ, తాండూరు క్రీడా రత్నం సాయి సుధీష్ణ అని, క్రికెట్లో రంగారెడ్డి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ 68వ ఎస్‌జీఎఫ్ పోటీలో రాష్ట్రస్థాయిలో ఆడ ంందని, తాండూరు నుండి బూస్ట్ స్కాలర్షిప్ సాధించి క్రికెట్ దిగ్గజం రవి శాస్త్రీ ఆకాడెమీలో క్రికెట్ కోచింగ్ తీసుకుంటుందని తెలిపారు. కళాశాల కరెస్పాండంట్ పర్యాద రామకృష్ణ, అధ్యక్షురాలు అనురాధ రమేష్, ప్రిన్సిపాల్ సోమనాథ్, అధ్యాపకులు మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ భూముల ఫీల్డ్ సర్వే



**దుద్యాల,డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలో ఇండస్ట్రియల్ క్యారీడార్ కోసం భూసేకరణకు సంబంధించి సోమవారం నుండి ఫీల్డ్ సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కిషన్ నాయక్ తెలిపారు. రెవెన్యూ అధికారులు శనివారం హకీంపేట్ గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. హకీంపేట్ శివారులోని 252 సర్వేనెంబర్ కి సంబంధించిన లావుని పట్టా భూముల రైతులు క్షేత్రస్థాయి సర్వేకు సహకరించాలన్నారు. 252 సర్వే నంబర్ లోని పట్టాదారులు సోమవారం నుండి నిర్వహించే ఫీల్డ్ సర్వేలో పాల్గొని తమ హద్దులు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసిల్దార్ విజయకుమార్, దుద్యాల డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు, ఆర్ఐ రవికిషోర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి

**ధారూరు,డిసెంబరు 28, ప్రభాతవార్త:** ధారూర్ పోలీస్‌స్టేషన్ సీఐ కార్యాలయాన్ని శనివారం డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రౌడీ షీటర్ల పై నిఘా పెంచాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో మొక్కలను నాటారు. డీఎస్పీ తోపాటు సిఐ రఘురాములు, ఎస్సై వేణుగోపాల్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**శామీర్‌పేట, డిసెంబరు 28, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడకు చెందిన ర్యాకల నర్సింహ్మకు 60వేల రూపాయలు, బుద్ధి యాదగిరికి 51వేల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో వారికి చెక్కులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. జగ్గంగూడ గ్రామ మాజీ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, పోతారం మాజీ సర్పంచు హరిమోహన్‌రెడ్డి, జగ్గంగూడ నాయకులు నాగరాజుగుప్తా, జంగారెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, సుధాకర్, మహేశ్, వెంకట్, యాదగిరి, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు హత్యలు ..113 ఆత్మహత్యలు

**రాచకొండ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ 2024 క్రైం రౌండప్**

**గత ఏడాది కంటే ఈ ఏడాది పెరిగిన సైబర్ క్రైం, గంజాయి కేసులు**

**2024లో 331 రోడ్డు ప్రమాదాలు...98 మంది మృతులు**

**ఈ ఏడాదిలో 217 మిస్సింగ్, 19 అత్యాచార కేసులు నమోదు**




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాచకొండ కమీషనరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో హత్యలు, ఆత్మహత్యలు, నేరాల కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై వేధింపులు, ఆస్తుల కోసం జరిగిన హత్యలు, అత్యాచారాలు, ముఖ్యంగా సైబర్ నేరాలు గత ఏడాది కంటే ఈ ఏడాది పెరిగాయి. క్షణికావేశం, తొందరపాటు తనం, ప్రేమ విఫలం కావడం లాంటి చిన్నచిన్న కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరం. రాత్రిపూట దొంగతనాలు తగ్గినప్పటికీ సైబర్ నేరాలు మాత్రం పెరిగినట్లు పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. డివిజన్ పరిదిలో రోడ్లు సైతం రక్తమోడాయి. ప్రతీయేటా రోడ్డు ప్రమాదాలు పెరుగుతునే ఉన్నాయి. ఈ సంవత్సరం కూడా రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణ నష్టం భారీగానే వాటిల్లింది. ఏసిపి పరిధిలోని ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల పోలీస్ స్టేషన్లు నేరాల్లో పోటీపడుతున్నాయి. కాగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మా పోలీస్ స్టేషన్, మాడ్గుల పోలీస్ స్టేషన్లల్లో తక్కువ కేసులు నమోదయ్యాయి.

### హత్యల కలకలం..

ఇబ్రహీంపట్నం, మాడ్గుల, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఏడాది హత్యల కలకలం రేపాయి. ఈ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు హత్యలు అయ్యాయి. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మహిళా కానిస్టేబుల్‌ను సొంత తమ్ముడు తనకు ఇష్టంలేని తక్కువ కులం వ్యక్తిని పెళ్లి చేసుకుందని హత్య చేశాడు. మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు హత్యలయ్యాయి.గుడ్డితండా గ్రామానికి చెందిన యువకున్ని హత్య చేసి గోతిలో పాతిపెట్టిన కొన్ని రోజులకు విద్యుత్ స్తంబం పాతే సమయంలో దుర్వాసన రావడంతో బయటపడిన ఘటన. మరొక ఘటనలో నాగిల్ల గ్రామంలో బావ, బావమర్ధి ఓ వివాదంలో ఒకరినిఒకరు కత్తితో హత్యచేసుకున్న ఘటన. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది మూడు హత్య కేసులు నమొదయ్యాయి. గంజాయికి బానిసై కన్న తండ్రిని హత్యచేసిన కొడుకు.కొంగర కలాన్‌లో మద్యానికి భానిసై తల్లిని హత్య చేసిన కొడుకు. బొంగుళూరు ఔటర్‌రింగ్‌రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి గోనే సంచిలో కుక్కి పడేసిన ఘటన.ఈ ఘటనలు స్థానికంగా కలకలంరేపాయి.

### పెరిగిన సైబర్ నేరాలు

2024లో సైబర్ నేరాలు..మరే ఇతర కారణాలతో ఆత్మహత్యలు కూడా పెరిగాయి.ఆన్‌లైన్‌లో బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కాజేయడం, స్కీంలు, చీటీల పేరిట చీటింగ్ చేసి కోట్ల రూపాయలు ఎగ్గొట్టడం లాంటివి రాచకొండ కమీషనరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగానే కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరాల కింద గత యేడాది 45 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 65 కేసులు నమోదయ్యాయి. అదేవిదంగా సైబర్ నేరాలు, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, తదితర కారణాలతో క్షణికావేశంలో చేసుకున్న ఆత్మహత్యలు గతేడాదికంటే ఈ ఎదాది తక్కువ కేసులు నమోదయ్యయి. 2023లో 65 ఆత్మహత్య కేసులు నమోదవగా 2024లో 54 ఆత్మహత్య కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో 113 మంది ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు ఆత్మహత్యలు, సైబర్ నేరాలు నివారించడానికి అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినప్పటికి సైబర్ నేరగాల్లు నూతన టెక్నాలెజి ఉపయోగించి మోసాలకు పాల్పడుతూనే ఉన్నారు. ముఖ్యంగా 18, నుండి 35 సంవత్సరాల యువత అధిక డబ్బు వస్తుందనే ఆశతో ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌లకు ఆడుతూ సైబర్ నేరగాల్ల వలలో పడుతున్నారు. ముందుగా ఈ యాప్‌ల నిర్వాహకులు పెట్టిన దానికంటే రెండింతలు, మూడింతలు అధిక డబ్బును ఎరచూపి ఆ తరువాత మొత్తం లూటీ చేస్తున్నారు. దీంతో యువత ఉన్నడబ్బును అంతా కొల్పోయి, మిత్రులు ఇతరుల దగ్గర తీసుకున్న అప్పులు కట్టలేక, మైక్రో ఫైనాన్స్, ఆన్‌లైన్ లోన్ యాప్‌లో డబ్బులు అప్పుగా తీసుకొని కట్టలేక ఏమి చేయలేని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై పోలీసు శాఖ, సేవా సంఘాలు అవగాహన కల్పిస్తున్నా యువత మారడంలేదు.

### ఆత్మహత్యలకు కేరాఫ్..

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు ఆత్మహత్యలకు కేరాఫ్‌గా మారింది. కాగా ఆ చెరువులో కొందరు క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుంటే.. మరి కొందరు అందులో దిగి ప్రమాదవశాత్తు మరిణించారు. పెద్ద చెరువులో ఉప్పరిగూడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెరువులో స్నానం చేయడానికి దిగగా ముళ్ల కంపం ఉండటంతో అందులో చిక్కుకొని ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కుటుంబ కళహాలతో మంగ (38) తన ఇద్దరు పిల్లలు లావణ్య (12), శరత్ (8) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.మరో ఘటనలో లోన్ యాప్ నిర్వాహకుల వేదింపులతో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇలా ఈ ఏడాదిలో పదుల సంఖ్యలో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యలు ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు పెద్ద చెరువు తూము వద్ద సిసి కెమరాలు, అదేవిదంగా చెరువులోకి దిగకుండ రోడ్డు పక్కల ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

2024లొ రాచకొండ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మంచాల, ఆదిభట్ల, హైదరాబద్ గ్రీన్ ఫార్మ, మాడ్గుల, యాచారం పోలీస్ స్టేషన్లల్లో నమోదైన కేసుల వివరాలు

**రాచకొండ కమిషరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో 2024 క్రైం వివరాలు**

| | | |
|---|---|---|
| హత్యలు | - | 7 |
| అత్యాచారాలు | - | 17 |
| ఆత్మహత్యలు | - | 113 |
| లైంగిక వేధింపులు | - | 31 |
| దోపిడీలు | - | 12 |
| దొంగతనాలు | - | 257 |
| కిడ్నాప్‌లు | - | 25 |
| రోడ్డు ప్రమాదాలు | - | 302 |
| మృతులు | - | 98 |
| మిస్సింగ్స్ | - | 217 |
| ఇతర కేసులు | - | 1346 |
| **మొత్తం..** | - | **2425** |

# పుట్టగొడుగుల్లా నీటి శుద్ధి కేంద్రాలు

**నాణ్యత ప్రమాణాలు సంగతి ఏమిటీ?**

**నవాబుపేట డిసెంబరు 28,ప్రభాతవార్త :** రక్షిత మంచినీటి కోసం ప్రజల్లో మంచి అవగాహన ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలు శుద్ధిచేసిన నీటిని త్రాగటానికీ ఇష్టపడుతున్నారు. ఈ అవసరాన్ని అసరాగా తీసుకుని గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నాయి. ఇష్టారాజ్యంగా నీటిని శుద్ధిచేస్తూ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. నీటిలో ఏలాంటి ప్రయోజిత గుణాలు ఉండాలి, వాటి మోతాదు ఎంత ఉండాలనే విషయాలపై నిత్యం సేవిస్తున్న చాలా మందికీ అవగాహన లేదనని చెప్పవచ్చు. ఎందుకంటే వారు రుచికరమైనా విషయాన్ని పరిగణలోకి తీసుకుని ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నుండి సరఫరా చేస్తున్న నీటిని తాగుతున్నారు. అన్నిరకాల ప్రవయోజనాన్ని కలుగజేసే మిషన్ భగీరథ నీటిని కాకుండా ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నీటిని తాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆక్టోబర్ 19 న ఈ విషయంలో మిషన్ భగీరథ అధికారులు మండల కేంద్రంలో తాగునీటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మిషన్ భగీరథ నీటినే త్రాగాలన్నారు. వాటిలో విలువైన పోషకాలు ఉన్నాయని చెప్పారు. భగీరథ నీటిలో 200 నుండి 500 వరకు క్యాల్సీయం, 1.2 నుండి 1.5 శాతం ఫ్లోరైడ్, 22 నుండి 50 వరకు మెగ్నిషీయం, 6.5 నుండి 8.5 ఐరన్, క్లోరిన్ ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో లభిస్తున్న డబ్బా నీటిలో ఏలాంటి ఉపయోగకర లక్షణాలు లేవని పైగా పలు సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు. ఈ విషయాలపై నీటి శుద్ధి కేంద్రాలు నిర్వహించే నిర్వహకులకు ఏ మేరకు అవగాహన ఉందన్న విషయం తేలాల్సి ఉంది. ఏలాంటి శిక్షణ లేకుండా నిర్వహిస్తున్న నీటి శుద్ధి కేంద్రాలపై సంబంధిత అధికారులు నిఘాఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావాన్ని చూపే ఈ విషయాన్ని వదిలేయకూడదని పరిశీలకులు భావిస్తున్నారు. సంబంధిత అధికారులు విధిగా ఈ కేంద్రాలను సందర్శించి నాణ్యత ప్రమాణాలపై అరాదీయాలని నీటి పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. లేని పక్షంలో అవగాహన లేని వారు సరఫరాచేస్తున్న నీటిని తాగిన ప్రజల అనారోగ్యం భారినపడి ఇబ్బందులకు గురి కావాల్సి దుత్థితి వస్తుందని వారు సూచిస్తు న్నారు. గ్రామాల్లో చౌకభారు వ్యాపరంగా కొనసాగుతున్న ఈ విధానంతో ప్రజల ఆరోగ్యం పాడుకాకుండా చూడాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులదేనని వారు భావిస్తున్నారు. ప్రతి ప్రాణికి ప్రాణప్రదమైనా నీటి విషయంలో ఎప్పటికప్పుడు జాగ్రతలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాలను ఇప్పటి వరకు సంబంధిత అధికారులు ఎవ్వరు సందర్శించి ధఖాలాలు లేవని ఈ విధానం ఈలాగే కొనసాగితే ప్రజల లరోగ్యంతో చలగాటమేనని ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాలపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదిలా ఉండగా గ్రామాలకు సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ మంచి నీటి పట్ల ప్రజల్లో భిన్న మైనా అభిప్రాయం ఉంది. ఈ నీటి సరఫరాకు సంబంధించి గ్రామాల్లో పైపులైన్ల లీకేజీలు, ట్యాంకుల పరిశుభ్రత పట్ల మెజారిటీ ప్రజల్లో సదాభిప్రాయం లేదు. ఈ నేపథ్యంలోనే భగీరథ నీటిని తాగడానికి ఇష్టపడటం లేదని పలువురు అభిపాయం వ్యక్తం చేశారు. లీకేజీలు లేకుండా, ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం లాంటి చర్యలు తీసుకుంటే భగీరథ నీటిని తాగడానికీ ముందుకు వచ్చే అవకాశం ఉందని పలువురుఅన్నారు. అంతే కాకుండా మీషన్ భగీరథ నీటిని స్థానికంగా లభించే నీటిని కలిపి కొన్ని గ్రామల్లో సరఫరా చేయడంతో కూడా తాగడానికి ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ఈ విషయంలో అధికారులు ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తే అన్ని విధాలుగా మంచిని చేరూర్చే భగీరథ నీటిని తాగడం అలవరుచుకునే అవకాశం ఉంది.



**ఆర్‌డబ్లుఎస్ ఏఈఈని వివరణ కోరగా**

ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రక్షిత మంచినీటి విషయంలో చర్యలు ఉంటాయని ఏఈఈ అభిషేక్ తెలిపారు. ప్రయివేట్ నీటి శుద్ధి కేంద్రాల నుండి సరఫరా చేస్తున్న నీటి విషయంలో జోక్యం చేసుకోమని చెప్పారు. ప్రజలకు రక్షిత మంచినీటిని అందించే నేపథ్యంలో ప్రభుత్వ ఆదీనంలో ఉన్న మంచి నీటి సరఫరా వియంలోనే స్పందించ న్నట్లు ఆయన స్పష్టం చేశారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న దృశ్యం

## యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ**

**షాద్‌నగర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలు నైపుణ్యతను ఇస్తే మంచి అవకాశాలు లభిస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ మున్సిపల్ సమావేశ మందిరంలో మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేకుండా ఉండడానికి సదరు సంస్థ నిర్వాహకులు ఉచితంగా శిక్షణ వచ్చి వారికి ఉపాధి మార్గాలు, ఉద్యోగాలు ఇస్తుండడం గొప్ప విషయమని అభినందించారు. ఈ వెసులుబాటు గురించి గ్రామాల్లో తాము కూడా చదువుకున్న యువతకు సమాచారం తెలియజేస్తామని, తద్వారా ఎంతో మంది ఈ ఉపాధి శిక్షణ పొంది లాభపడతారని అన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఆయా సంస్థలకు ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకప్పుడు పాలమూరుకు చెందిన కార్మికులు కనిపిస్తారని, సమస్యకు పరిష్కారం చూపేలా, ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి ఉపాధి కల్పించేలా పారిశ్రామికవేత్తలు ఉద్యోగ విప్లవానికి నాంది పలకారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వేలాది ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే ఇచ్చామని అన్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, ఉపాధి కేంద్రాల ఏర్పాటు ద్వారానే ఇది సాధ్యమన్నారు. ఇందుకు అనుగుణంగా పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు యువతకు సహకారం అందించాలని కోరారు. కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ ప్రాంతంలో పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనేక సంస్థల ద్వారా యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నామని, నిరుద్యోగులు ఉద్యోగ అన్వేషణలో సమయం వృధా చయకుండా, ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని చెప్పారు. మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ యువతకు ఇస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## లక్షల మందిని ఆత్మ జ్ఞానులుగా మార్చిన పత్రీజీ

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**కడ్తాల్, డిసెంబర్ 28, ప్రభాత వార్త :** బోధన్ షక్కర్ నగర్‌లో పుట్టిన పత్రీజీ అందరిలో ఒకడిగా, మైత్రేయ బుద్ధుడిగా, సామాన్యుడిగా ఉంటూనే లక్షల మందికి ఆత్మ జ్ఞానాన్ని బోధించారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కడ్తాల్ కైలాసపురిలో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహా యాగంలో ఎమ్మెల్యే హాజరై ప్రసం గించారు. యోగా, వేదపఠనం, సంగీత నాథ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా అలరించాయి. యోగా నిపుణులు వెంకటేశ్ యోగా ఆసనాలు, ప్రాణా యణం, ముద్రలు గురించి వివరించి ధ్యానులకు యోగా, ధ్యానంపై చక్కటి అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ ఇంత అధ్భుతంగా అభివృద్ధి చెందడంలో లక్ష్మణరావుది ముఖ్య ప్రాత వుందని కొనియాడారు. పిఎస్ఎస్ఎం నెల్లూరు జిల్లా ఉపాధ్య క్షులు పెంచలయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ జేజే.నారాయణ, అనంతపురం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ రవిశంకర్, పీఎంసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, ప్రకాశం జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీల్ పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా, ములుగు జిల్లా, రంగారెడ్డి జిల్లా, సూర్యాపేట జిల్లాల పిరమిడ్ మాస్టర్లు రాజలింగ్, రఘపతి, నర్సింగ్ రాజు, సిద్ధపూర్ప్రకాశ్ రావు, వెంకటేశ్వర్లు, పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు. పిఎస్ఎస్ఎస్ఎ అకాడమీకి చెందిన శివరామప్ప పాల్గొని ప్రసంగించారు. బ్రహ్మర్షి పత్రీజీ చిన్న చిన్న మాటలతో అద్భుతమైన సందేశాన్ని అందించారని తెలిపారు. మనమంత దివ్యస్వరూపాలమని, ఆత్మ స్వరూపాలమని తెలియజేసారు.



## చదువుతోపాటుగా క్రీడలలో ప్రతిభ కనబరచాలి

**బొంరాస్‌పేట్,డిసెంబర్28,ప్రభాతవార్త :** సీఎం కప్ క్రీడలలో భాగంగా బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన హైజంప్,లాంగ్ జంప్,షాట్‌పుట్ పోటీలలో పాల్గొనడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.జిల్లా స్థాయిలో 4వందల మీటర్ల పరుగు పందెం పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థి రమేష్‌కుమార్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికకావడం అభినందనీయం అన్నారు.వంద మీటర్ల పరుగు పందెంలో ఇంగ్లీష్ మీడియం చదువుతున్న మశ్రత్‌బేగం 3వ స్థానంలో నిలవడంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు.గెలుపొందిన విద్యార్థులకు జిల్లా అధికారులు ప్రశంసపత్రం,మోడల్స్‌ను బహుకరించడం జరిగిందని వారు తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపోటీలలో ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య,పాఠశాల ఉపాధ్యాబృందం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్టు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** గంజాయి విక్రయిస్తున్న యువకుడ్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి పోలీసులకు రాంపల్లి పరిసర ప్రాంతంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందగా పోలీసులు సంఘటన స్థలికి చేరుకోగా యువకుడు గంజాయి కల్గియుండి పట్టుబడ్డాడు. యువకుడి నుండి 1260 గ్రాముల గంజాయి స్వాధీ నం చేసుకుని పోలీసులు విచారించగా పట్టుబడిన యువకుడు కొల్లం మణికంఠ ( 21 ), మూసాపేట్ వైష్ణవి కళాశాలలో హోటల్ మేనేజ్ మెంటు సెకండియర్ చదువుతున్నట్లు తెలిపారు. మల్లాపూర్, చాణిక్య పురి సూర్యనగర్ కాలనీవాసిగా పోలీసులు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న యువకుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## కంప్రెషర్ ట్రాక్టర్ల దొంగల అరెస్టు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు కంప్రెషర్ ట్రాక్టర్లను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు బాధితులు, స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసి ఉన్న ఏడు కంప్రెషర్ ట్రాక్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీకి పాల్పడ్డారు. తమ ఇండ్ల ముందు పార్కు చేసిఉన్న కంప్రెషర్ ట్రాక్టర్లు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన యాజమానులు కాలనీ పరిసరా ప్రాంతాల్లో వెతకగా 4 ట్రాక్టర్లు గ్రామ శివారులో రోడ్డు పక్కన కనిపించినట్లు తెలిపారు. మిగతా మూడు ట్రాక్టర్లు కనిపించలేదు. దీంతో పోలీసులు పోచారం ఐటీ కారిడార్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చోరీకి గురైన సొత్తు విలువ దాదాపు పది లక్షలకు పైగా ఉంటుందని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు చోరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పోచారం పీఎస్ పరిధిలో పోలీసుల తనిఖీలు



పాన్‌షాపులను తనిఖీ చేస్తున్న ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజు వర్మ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాన్‌షాపులు, కిరాణ దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. 2025 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మత్తు పదార్థాలు, గంజాయి చాక్లెట్లు తదితర విక్రయాలు ఎమైనా జరుగుతున్నాయా అనే విషయం తెలుసుకోవడానికి తనిఖీలు చేపట్టినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పలు షాపులను తన పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ



ఇళ్ల సర్వేను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 28,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల అబ్దిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ సర్వే చేసిన వివరాలను తన ఫోన్‌లో క్రాస్‌చెక్ చేసి తెలుసుకున్నారు. అధికారులు అర్హులైన వారి వివరాలను త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్‌లు లక్ష్మారెడ్డి, దేవోజీ, పాంచాయితీ కార్యదర్శి పాండురంగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గట్టుమైసమ్మ జాతరపై సమావేశం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయం అమ్మవారి జాతర నిర్వహణపై ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు ఆలయ ఈఓ ఎల్.భాగలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ప్రతియేటా సంక్రాంతి తర్వాత వచ్చే ఆదివారం గట్టుమైసమ్మ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని తెలిపారు. జాతర తేదీ ఖరారు, నిర్వహణ, అవసరమైన ఏర్పాట్లపై చర్చిస్తారని, మున్సిపల్ పాలకవర్గం, పెద్దలు, కులసంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

**కొడంగల్ రూరల్ డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలో కార్గిల్ కాలనీలో 33 కెవి మరియు లైన్ షిఫ్టింగ్ ఫీడర్ మెంటన్స్ పనుల కారణంగా రేపు అనగా తేదీ 29.12.2024న కొడంగల్, పెద్దనందిగామ, రావులపల్లి మరియు టేకులకోడ్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 11 గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుంది. వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కొడంగల్ కోరారు.



దేవాలయ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఘనంగా పల్లకి సేవ

### అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన చేగు భద్రప్ప

### దేవాలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలం గౌడ్

**షాద్‌నగర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలు, భజన పాటలతో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆయన ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతశ్రీ శ్రీశైలం గౌడ్, యంసాని రమ నర్సింలు ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రముఖ కాంట్రాక్టర్ యెన్నం గోపాల్ రెడ్డి దేవాలయంలో అన్నదానానికి పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం షాద్‌నగర్ పట్టణానికి చెందిన చేగు భద్రప్ప దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాశ్ గౌడ్, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, యంసాని నర్సింహులు, గూదె వసంతరావు, గూనెల్లి రమేష్, అవోక్ గౌడ్, బాల్‌రెడ్డి, సికేరా రమేష్, అన్నారం రఘు గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణచారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి జనార్దన్ రెడ్డి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పీజేఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** గ్రేటర్ రాజకీయాల్లో కార్మిక నాయకుడిగా ఎనలేని సేవలు అందించి పేదల పెన్నిధిగా కార్మికులకు అండగా పక్కా హైదరాబాదీగా మాజీ మంత్రి, కాంగ్రెస్ వాది పి.జనార్ధన్ రెడ్డి సేవలు మరువలేనివని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివర్ణించారు. పి. జనార్ధన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మిక నాయకుడిగా ప్రస్థానం మొదలు పెట్టి ఖైరతాబాద్ నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, పలు శాఖలకు మంత్రిగా పనిచేశారని తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత పీజేఆర్‌దే అని అన్నారు. ఒంటి చేత్తో హైదరాబాద్, రాష్ట్ర రాజకీయాలను శాసించారన్నారు. అటువంటి మాస్ లీడర్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఉన్నంతకాలం గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు వెంకట్‌రాంరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, అగ్గనూరు బస్వం, అంబటి ప్రభాకర్, చంద్రశేఖర్, సత్తయ్య, అనిల్, యాదగిరి యాదవ్, శ్రీను నాయక్, సురేష్ గౌడ్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకుల ముందుకు మరో సెన్సేషనల్ సాంగ్

### కొరియోగ్రాఫర్ రాజు మాస్టర్ వెల్లడి

### జనవరి 1న నూతన సంవత్సరం రోజు విడుదల

### హైదరాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్ శివార్లలో షూటింగ్ పూర్తి



పాట చిత్రీకరణ దృశ్యం

**షాద్‌నగర్ రూరల్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** ప్రముఖ సినీ, బుల్లితెర కొరియోగ్రాఫర్ కోనేటి రాజు మాస్టర్ దర్శకత్వంలో మరో సెన్సేషనల్ సాంగ్ రాబోతోంది. షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు కేపీ, వర్ధమాన నటి విన్ని నటించిన ఈ పాట హైదరాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్ శివారు ప్రాంతాల్లో ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ పాటకు కొరియోగ్రాఫర్ రాజు మాస్టర్ దర్శకత్వం వహించారు. నవనీత్ సంగీత సారథ్యంలో గాయకులు, రచయిత లక్కి అద్భుతంగా పాటలు రాసి పాడడం విశేషం. ఈ పాట జర్నలిస్టు కేపీ అభిరుచికి తగినట్టుగా సాహిత్యం, సంగీతం సమకూర్చారని దర్శకుడు కోనేటి రాజు మాస్టర్ వివరించారు. ఈ పాట రెండు పార్టులుగా రాబోతోందని, మొదటి పార్ట్ మంచి సెన్సేషనల్ కథాంశంతో పాట ఉంటుందని రాజు మాస్టర్ తెలియజేశారు. ఈ పాటకు లక్కి రచన, పాడిన విధానాన్ని సంగీత దర్శకుడు నవనీత్ ఎంతో అద్భుతంగా మలిచారని తెలిపారు. ఈ పాటకు డీఓపీ కెమెరామెన్ బాలు అత్యద్భుతంగా పనిచేశారని రాజు మాస్టర్ వెల్లడించారు. జనవరి 1న ఈ పాట విడుదల కాబోతుందని తెలిపారు. ఈ పాటలో కేపీ కొత్తగా కనిపిస్తారని రాజు మాస్టర్ తెలిపారు. ఈ పాట ఎంతో నచ్చడంతో జర్నలిస్టు కేపీ స్వయంగా పాటను సొంతంగా నిర్మాతగా వ్యవహరిస్తూ నిర్మిస్తున్నారని తెలిపారు.

## ఘణాపూర్‌కు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్సు రాక ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఘణాపూర్, లింగాపూర్, ఇందిరానగర్, ఫకీర్‌టెక్యా, పవర్‌గ్రిడ్, సాయిప్రగతి కాలనీల నుంచి నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు వివిధ పనుల మీద ఉప్పల్, సికింద్రాబాద్‌లకు వెళ్తుంటారని పేర్కొన్నారు. గతంలో ఘనాపూర్‌కు బస్సు వచ్చేదని అధికారులు రద్దు చేసి తిరిగి పునరుద్దరించలేదని వాపోతున్నారు. చెంగిచెర్ల డిపో నుంచి ఘణాపూర్‌కు బస్సులు నడపాలని గతంలో ప్రజాప్రతినిధులు డిఎంకు వినతి పత్రం అందజేశారు. కేపీఆర్ఐటీసీ కళాశాలకు వచ్చే విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని, బస్సులు లేక వారు ఆటోను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి నుంచి ఘణాపూర్ బస్సు లేక పోవడంతో వివిధ పనుల మీద వచ్చి వెళ్లే వారికి ఇబ్బంది కల్గుతుందని పేర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, కూలీ పనులకు వెళ్లే కార్మికులు, మహిళలు, పిల్లలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో వచ్చే బస్సు సర్వీస్‌ను తిరిగి పునరుద్దరించి ఉదయం 9 గంటలకు సాయంత్రం 5 గంటలకు బస్సు నడపాలని స్థానికులు ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎమ్మెల్యే శంకర్‌కు చెక్కును అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

## మంచి పనులు చిరకాలం నిలుచుంటాయి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రూ.11 లక్షలు విరాళంగా ఇచ్చిన శ్రీనివాస్ రెడ్డి

**షాద్‌నగర్ రూరల్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** సమాజంలో చేసిన మంచి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన పునర్నిర్మాణానికి శతాబ్ది టౌన్‌షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి రూ.11 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ డబ్బు, హోదా, పేరు పలుకుబడి ఏవీ వెంట రావని, చేసి సత్కార్యాలు మాత్రం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. ఏ విషయమైనా మనకెందుకులే అంటే అక్కడే నిలిచిపోతామని, ఒక అడుగు ముందుకు వేసి మంచి పనుల కోసం వస్తే సత్కార్యాలు సాధించవచ్చని అన్నారు. ఒక వ్యక్తికి పేరు పలుకుబడి, పదవి గొప్ప పేరు తేవని, ఆపేరు పలుకుబడి హోదాతో చేసే గొప్ప పనులు పేరు తెస్తాయని, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల బిడ్డలు అత్యుత్తమంగా విద్యను అభ్యసించడానికి చేస్తున్న ప్రయత్నం ఇది అని అన్నారు. ఎలాంటి స్వార్థం, లాభం ఆశించకుండా కళాశాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్న తరుణంలో వారికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు కోట్ల రూపాయలు సంపాదించినప్పటికీ అందులో కొంత ప్రజల కోసం, సమాజం కోసం వెచ్చిస్తుండడం గొప్ప విషయమని అభినందించారు. స్థానిక కళాశాల భవన నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకొని ఈ కళాశాల మనదేనని గర్వంగా చెప్పేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సత్కార్యాలు సాధిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శతాబ్ది టౌన్‌షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. అనంతరం భవన నిర్మాణానికి భారీ విరాళాన్ని అందజేసిన శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ శాలువాతా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ జెడ్పీటీసీ కందివనం సూర్యప్రకాష్, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, జమృద్‌ఖాన్, బాల్‌రాజ్ గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం, దంగు శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నడికుడ యాదగిరి యాదవ్, మానపాటి ప్రదీప్ కుమార్, రమేష్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు చదువుకు అండగా ఉంటా



పేద విద్యార్థిని సుమ చదువుకు ఆర్థిక సాయం చేస్తున్న వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్తః** పేద విద్యార్దుల చదువుకు అండగా ఉంటానని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి అన్నారు.శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర గ్రామంలోని స్ఫూర్తి డిగ్రీ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న సుమ అనే విద్యార్థికి సంవత్సరం మొత్తానికి సంబందించిన ఫీజును చెల్లించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్దులు చదువుకోవడానికి డబ్బులు కట్టలేని స్దితిలో ఉంటే వారికి తన వంతు సహయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్దులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కీసర మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి,కాలేజీ ప్రిన్సిపల్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్హా శాంతి వనంలో కొత్త పోలీస్ స్టేషన్..?

### విశ్వసనీయ సమాచారం ద్వార వెలుల్లోకి ..

**నందిగామ డిసెంబర్ 28 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మారిన కన్హా శాంతి వనం మరో అడుగు ముందుకు వేసింది. ప్రపంచ దేశాల నుండి వచ్చే అభ్యాసకులతో పాటు దేశ, విదేశాల నుండి వచ్చే ప్రముఖుల రాకతో ఈ ప్రాంతానికి అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్స్ లో భాగంగా ఈ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో కన్హాశాంతి వనంలో శాస్త్ర, సాంకేతిక,అత్యాధునిక సదుపాయాలతో హైటెక్ లేవలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా సమాచారం ద్వార తెలిసింది. ఏది ఏమైన మారుమూల గ్రామీణ ప్రాంతమైన చేగూరు గ్రామపంచాయతీ ద్వార విడిపోయిన కన్హా శాంతివనం అంచలంచలుగా ఎదుగుతూ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిండం గర్వకారణం అని ఈ ప్రాంత వాసుల్లో చర్చనీయాంశమైంది.



విద్యార్థులను సన్మానం చేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డిఅన్నారు. రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటిలకు ఎంపికైన పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను ఆయన ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి క్రీడల పోటిలకు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల అధ్యాపక బృందంతో పాటు పీఈటి క్రిష్ణయ్యకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు తనవంతు సహయం చేస్తానని హామీ ఇచ్చారు. పీఈటి క్రిష్ణయ్య మాట్లాడుతూ ఈ నెల 23న వికారాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ అథ్లెటిక్స్‌లో యం.రాధిక, శ్రీలత,ఎం,విశాల్, ఎం, గోవర్ధన్,రాఘవప్రియ ప్రథమ, ద్వితియ స్థానాలలో నిలిచారని అన్నారు. ఈనెల 31 నుంచి వచ్చె నెల 2 వరకు హన్మకొండ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటిలలో యం,రాధిక, శ్రీలత, ఎం, విశాల్ పాల్గొంటారని అన్నారు. పాఠశాల హెచ్‌ం శ్రీనివాస్, నాయకులు మైపూస్, పీటర్ యాదప్ప, తిమ్మగల్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి



**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** దేశానికి మాజీ ప్రధాని, స్వర్గీయ మన్మోహన్‌సింగ్ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎన్.ఎల్లారెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో గ్రామ కమిటి అధ్యక్షుడు డివై నర్సిములు అధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పథకం, ఆహర భద్రత చట్టం, ఆదార్ కార్డులతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బుద్దారం, మదనంతాపూర్ గ్రామ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షులు నర్సిములు, పడగల్ల రాజు, కోళ్ళ గోపాల్, కోళ్ళ పెంటప్ప, కోళ్ళ గోపాల్, బ్యాగరి మల్లప్ప, షబ్బీర్, రాజారత్నం, మాజీ ఉపసర్పంచ్‌లు గోపాలక్రిష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, బ్యాగరి మల్లెశం, అరవింద్, నెల్లిగడ్డ రూప్‌సింగ్, బంటు భీమయ్య, ముజీబ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## పట్టణ ప్రకృతి వనం అభివృద్ధి చేయాలి



ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో నిర్వహణ లేని పట్టణ ప్రకృతి వనం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని పట్టణ ప్రకృతి వనం నిర్వహణ లోపంతో అధ్వాన్నంగా తయారైంది. ఎదులాబాద్ రోడ్డు పక్కన సాయిసందీప్ వెంచర్‌లో 2020 సంవత్సరంలో ఇక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులు బోర్డు ఏర్పాటు చేసి మొక్కలు నాటి వదిలి వేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వనాలను ప్రజలకు పచ్చధనంతో ఆహ్లాదం, నడకకు వీలుగా అభివృద్ధి చేయాలని ఏర్పాటు చేశారు. ఇక్కడ మొక్కలు పెరుగగా నిర్వహణ లేక అపరిశుభ్రత నెలకొంది. స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించాల్సిన ఈవనంలోకి ఎవరు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. పిచ్చిమొక్కలు, చెత్తతో అపరిశుభ్రత ఏర్పడిందని స్థానికులు పేర్కొన్నారు. ఈస్థలంలో కొందరు ఇష్టానుసారంగా డబ్బాలు పెట్టుకొని వ్యాపారాలు చేస్తుండటంతో ప్రకృతి వనం ఆనవాలు కనిపించడం లేదని అంటున్నారు. ఈమేరకు మున్సిపల్ ఛైర్‌పర్సన్, కమీషనర్‌లకు విషయం తెలియజేసి ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయుక్తంగా చేయాలని వారు కోరుతున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి మనస్సు మారాలి

### కలెక్టరేట్ ముందు వినూత్న తీరులో లక్ష్మిగణపతి యజ్ఞ హోమం కార్యక్రమం



కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగ సిఎం మనస్సు మారాలని కోరుతూ లక్ష్మిగణపతి యజ్ఞహోమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మనుస్సు మారాలని, రెగ్యులరైజ్ చేయాలని వారు కోరుతూ కలెక్టరేట్ ముందు నిరసన దీక్షలో లక్ష్మిగణపతి యజ్ఞ హోమం కార్యక్రమాన్ని వారు వినూత్న తీరులో నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటూ వినూత్న తీరులో లక్ష్మిగణపతి యజ్ఞహోమం కార్యక్రమాన్ని నిర్వహించి నిరసనలు తెలియజేశారు. జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె 19రోజుల నుంచి కొనసాగుతూ వస్తుంది. దీనికి పలువురు విద్యావేత్తలు, ఉపాద్యాయ సంఘాల నాయకులు పలువురు మద్దతు పలకటం జరుగుతుంది. జిల్లా సమగ్ర ఉద్యోగులు కోరుతున్న సమస్యలు న్యాయమైనవని, వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరటం జరిగిందన్నారు.ఎన్నికల ముందు హన్మకొండలో ఏకశిల పార్కు దగ్గర మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా సమగ్ర ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి నాడు చెప్పారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తుందని ఎదురు చూస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కోరారు. ప్రతి రోజు వారీగ వినూత్న తీరులో సమ్మెలో పాల్గొంటూ వారు నిరసనలు తెలియజేస్తున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ సుమారు 83మంది వరకు సమ్మెలో పాల్గొంటు ఉండటంతో మండలాల్లో ఎంఇఓ ఆఫీస్‌ల్లో పాఠశాలలకు సంబంధిందించిన విద్యా వివరాలు, నివేధికలు, పనులు స్థంభిస్తున్నాయి. ఎంఇఓలు ఇన్‌చార్జిలుగ ఉండటంతో వారు పాఠశాలలకు పరిమితం కావటంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో ఎంఇఓ కార్యాలయాలు చాలా వరకు మూతపడి ఉండి వెలవెలబోతున్నాయి. జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటూ నిరసన దీక్షలో ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు రాష్ట్ర వ్యాప్తంగ అన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌ల ముందు సమ్మె నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు వారు స్పష్టం చేస్తున్నారు.



కలెక్టరేట్ ముందు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలుపుతూ యజ్ఞహోమం నిర్వహించిన దృశ్యం



టాస్క్‌ఫోర్సు పోలీసులు సీజ్ చేసిన వాహనాలు

## ఎర్ర మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్ చేసిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు అక్రమంగా ఎర్రమట్టి తవ్వి తరలిస్తున్నారనే సమాచారం అందుకున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి వాహనాలు సీజ్ చేశారు. 7గురు వ్యక్తుల ు అదుపులోకి తీసుకోగా, 2 లారీలు, 1టిప్పర్, 1జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై సంబంధిత వ్యక్తులపై వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని టాస్క్‌పోర్స్ పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలల్లో డీఈవో ఆకస్మిక తనిఖీ



విద్యార్థితో కలిసి భోజనం చేస్తున్న డీఈఓ

**మాడ్గుల, డిసెంబర్ 28,ప్రభాతవార్త :** కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ను శనివారం డీఈవో సుశీందర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయం పరిసరాల పరిశుభ్రత పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సైన్స్ ల్యాబ్ గేమ్స్ మెటీరియర్ కావాలని డీఈఓ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విద్యాలయంలో హాజరు శాతం, పదోతరగతి ఫలితాలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ వివరాలు మండలం విద్యాధికారి సర్దార్ నాయక్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల లతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.చేసి చలి కాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను వివరిం చారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు. డీఈవో వెంట ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు రేఖ ఉన్నారు.

## బిజెపితోనే సుస్థిర పాలన

**షాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** బిజెపితోనే సుస్థిరపాలన సాధ్య మని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో 234 బూత్ కమిటీ వేశారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహచారిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపిని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికు డిలా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మాణయ్య, నాయకులు అనంతం, మహేందర్, ప్రశాంత్, సతీష్‌గౌడ్, నవీన్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**శంకర్ పల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** వ్యక్తి అదృశ్యమైన ఘటనలో మోకిల పోలీసులు కేసు నమోదు చేశారు పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్ కుమార్ కుటుంబంతో కలిసి మోకిలలో నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. హెయిర్ కటింగ్ చేయించుకుంటా నని చెప్పి ఈ నెల 27న ఇంటి నుంచి వెళ్లిపోయాడన్నారు. ఎంతకు ఇంటికి రాకపోవడంతో హెయిర్ కటింగ్ షాపు వద్దకు వెళ్లి చూశారని ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో అతని కుటుంబ సభ్యు లు పోలీసులను ఆశ్రయించినట్లు వివరించారు తప్పిపోయిన వ్యక్తి అక్క బిందు కుమారి ఫిర్యాదు మేరకేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతు న్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారుసెల్: 8712663 499, 8712663334నంబ ర్లకు సమాచారం ఇవ్వగలరని పోలీసులు కోరారు.

## భక్తులతో కిటకిటలాడిన మదనపల్లి శనీశ్వర ఆలయం

### తైలాభిషేకం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### అన్నదానం చేసిన కోయ దొర శంకర రాజు ముఖియా





**శంషాబాద్. డిసెంబర్ 28. ప్రభాతవార్త** శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులతో శంషాబాద్ మండలంలోని మదనపల్లి శనీశ్వర ఆలయం కిటకిటలాడింది. శ్రీగిరి పీఠం వ్యవస్థాపకులు కోయదొర శంకర రాజు ముఖియా ఆధ్వర్యంలో శని త్రయోదశి సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్నగర్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శనీశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహించారు. భక్తులు స్వయంగా తైలాభిషేకం చేసిన అనంతరం ఉమామహేశ్వరులను దర్శిం చుకున్నారు. రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ శనీశ్వర స్వామి ని దర్శించుకుని తైలాభిషేకం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శని త్రయోదశి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున భోజన వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ప్రకాష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గుప్తా. కొడిగంటి చంద్రారెడ్డి. దూడల వెంకటేష్ గౌడ్. దండు ఇస్తారి. మేకల వెంకటేష్ ముదిరాజ్. గడ్డం శ్రీనివాస్ గౌడ్. శ్రీకాంత్ గౌడ్. జగన్ గౌడ్. మక్కూరి శ్రీకాంత్ యాదవ్. బండి శ్రీధర్ యాదవ్. రామనాథ ముదిరాజ్. మైలారం బిక్షపతి. నీళ్ల శ్రీధర్ గౌడ్. జుర్కి రమేష్. తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది

### ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లోని ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్‌లు విడుదల చేయకుండా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ అన్నారు. బుధవారం ఆయన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లు సమస్యలకు నిలయంగా మారాయని అన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిరక్ష ్యల్ల చేస్తే విద్యార్థులు అధికారిన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి కట్టబెడితే.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ సైతం అదే బాటలో నడుస్తూ విద్యార్థులకు తీవ్రఅన్యాయం చేస్తుందని ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షే మ హాస్టళ్ల సమస్యల కుంపటిగా మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎబివిపి విద్యార్థుల సమస్యల పక్షాన ఉద్యమిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో విద్యను 14 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటా యించారన్నారు. గురుకులల్లో విద్యార్థులు ఫుడ్ ఫాయిజాన్ కి గురై మృతిచెందిన ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని ప్రభుత్వంపై ఆగ్రహించారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించేవరకు ఎబివిపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దొంతగోని శివకృష్ణ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, వీరపట్నం ఎబివిపి నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, అజయ్, జశ్వంత్, ఆదిత్య, ఆకాష సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీతోనే సుస్థిరపాల



నియామకపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి

**షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** బీజేపీతోనే సుస్థిరపాలన సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో 234 బూత్ కమిటీ వేశారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీసీమోర్చా జిల్లా కార్యదర్శి మాణయ్య, నాయకులు అనంతం, మహేందర్, ప్రశాంత్, సతీష్ గౌడ్, నవీన్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం



శ్రీనివాసుని కళ్యాణంలో పాల్గొన్న జిల్లా ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య

**షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం కన్నుల పండువగా శనివారం ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల నడుమ, భాజభజింత్రిల మధ్య, వేద పండితులు శ్రీనివాసుడు, శ్రీదేవీ, భూదేవీ వారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి డీసీసీ జిల్లా ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, నాయకులు సత్యనారాయణ, రఘురాం. నారాయణ, శ్రీనివాస్, జయరాం, శివకుమార్. యాదయ్య, మహేందర్, బాస్కర్, బాలయ్య, విఠల్, రాజు, రాజేందర్ గౌడ్, సాయి, రమేష్, తదితరులు స్వామి వారి కళ్యాణం చూడడానికి భక్తులు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## మున్సిపల్ సఫాయి కార్మికులకు దుప్పట్ల పంపిణీ

**శామీర్‌పేట, డిసెంబరు 28, ప్రభాతవార్త**



సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేసిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్,పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో పని చేస్తున్న సఫాయి కార్మికులకు దుప్పట్లను మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచ్చేసి పంపిణీ చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ (దాత) ఆధ్వర్యంలో సుమారు 80మంది మున్సిపల్ సఫాయి కార్మికులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ఎంపిపిల ఫోరం ఫౌండర్ ప్రసిడెంట్,మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేయటం అభినందనీయమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు బుద్ధి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బి.రాజుయాదవ్, పి.పాండు, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, నాయకులు పరమేశ్‌యాదవ్, మహేశ్‌యాదవ్, ప్రద్యుమ్నయాదవ్, తిరుపతి, మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**తలకొండపల్లి డిసెంబర్ 28. ప్రభాతవార్త** ఈరోజు తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఆలూరి ఆంజనేయులు గారికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,డేవిడ్,రేణు రెడ్డి, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏదుల శంకర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ చంద్రమోళి,కిషన్ వాల్మీకి, సొప్పరి శీను,మట్ట అంజయ్య,జక్కుల మల్లేష్,పరమేష్,జాంగిర్, రాహుల్,నవీన్ గౌడ్,పవన్ వాల్మీకి,సురేష్,దుబ్బ కిషోర్, కృష్ణయ్య,మల్లయ్య,వెంకటయ్య ,రామచం ద్రి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





తమిళనాడులో అవార్డును స్వీకరిస్తున్న వర్త్యవత్ రాజు నాయక్

## వర్త్యావత్ రాజు నాయక్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం

**యాచారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన వర్త్యవత్ రాజు నాయక్ నిరుపేద కుటుం బం నుండి సర్పంచిగా గెలిచి నందివనపర్తి లో ఐదేళ్లు సేవలందించారు. ఎంపీటీసీ గా గెలిచి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సేవలు అందిం చారు. నంది వనపర్తి గ్రామంలో నిరుపేదల చావులకు బ్రతుకులకు నేనున్నానంటూ ఆర్థిక సాయం అందిస్తూ ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచి వారికి భరోసా కల్పించారు.తనను నమ్మిన వారిని ఆర్థికంగా ఏదిగేలా చేస్తూ సమ సమాజ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తూ పేరు ప్రఖ్యాతలు పొందారు. తమిళనాడుకు చెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం గౌరవ డాక్టరెట్ పురస్కారం పొందారు. నిరంతరం శ్రమించే వ్యక్తిగా ఎన్ని ఆటుపోట్లు వచ్చిన అధిగమిస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న రాజు నాయక్ కు యాచారం మండల ప్రజలందరూ డాక్టరేట్ పురస్కరం రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నంది వనపర్తిలో ఘనంగా ఇరుముడి పూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు,భక్తులు

**యాచారం,డిసెంబర్ 28, ప్రభాతవార్త** మండల పరిధిలోని నందివనపర్తి నందీశ్వరాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం గురు స్వామి కొండాపురం యాదయ్య స్వామి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల పాల్గొని అయ్యప్ప స్వామిని కొలిచారు. సాంస్కృతి కార్యక్రమాలు స్వామివారికి ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికంగా ఆహ్లాదకరంగా వాతావరణం నెలకొంది. భక్తులందరూ ఆటపాటలకు మంత్రముగ్ధులైనారు. గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

## మాల్ యూత్ సభ్యులకు బట్టు శ్రీనివాస్ వాలీబాల్ కిట్ బహూకరణ



యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న బట్టు శ్రీనివాస్

**యాచారం, డిసెంబర్ 28 ప్రభాతవార్త** యువత క్రీడల్లో రాణించాలంటే ప్రతిరోజు వ్యాయామం సాధన చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మాల్ యువజన సంఘాల వారికి శ్రీనివాస్ వాలీబాల్ కిట్ బహూకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు పెంపొందాలంటే వారికి సహకారం ఎంతో అవసరం అని తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. క్రీడలు వ్యాయామం యువతకు ఎంతో అవసరమని పోలీస్ శాఖ ఉద్యోగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే వాలీబాల్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నోల శ్రీకాంత్,చిన్నోళ్ల వినయ్, చిన్నోళ్ల కిరణ్, మించ నందు ,గుడు గుంట్ల శివ చౌదర్పల్లి రాకేష్, గుడుగుంట్ల చందు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్‌లో ఘనంగా ధనుర్మాస పూజలు



గోదారంగమన్నార్‌నాయకస్వామిని దర్శించుకున్న ఎదులాబాద్ భక్తులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబా ద్‌లో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసంలో భక్తులు నెల రోజుల పాటు స్వామిని విశేషంగా పూజిస్తారు. ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నాం నాయకస్వామి దేవాలయంలో ధర్మకర్తలు ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎదులాబాద్ నుంచే కాక హైదరాబాద్ నుంచి కూడా భక్తులు ఉదయమే ఆలయానికి చేరుకొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. తిరుప్పావైలో స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. జనవరి 15 వరకు ప్రతిరోజు తిరుప్పావై ప్రబంధ సేవాకలం, అరగింపు తీర్థ ప్రసాద ఘోష్టి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా స్థానికులు నిత్యం ఉదయమే ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి దీక్షతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నెల రోజుల పాటు నిత్యం ధనుర్మాస పూజల్లో భక్తి, నియమ నిష్ఠలతో పాల్గొంటున్నామని భక్తులు తెలిపారు.

## నేడు రెండో విశ్వశాంతి యాగము

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆదివారం రెండవ విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నట్లు ఆలయ ధరకర్త కంట్లం గౌరీశంకర్ తెలిపారు. ఆదివారం మాసశివరాత్రి సందర్భంగా ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే యాగములో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దంపతులు పాల్గొంటారని తెలిపారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము జరుగుతుందని, మధ్యాహ్నం 1 గంటకు కొండల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విశ్వశాంతి యాగములో పాల్గొని మల్లిఖార్జునస్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## అజీజ్‌నగర్ యువతి అదృశ్యం

**మొయినాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన యువతి అదృశ్యం అయిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పిరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన దర్గా సంజీవ్ కుమార్, ఇచ్చిన పిర్యాదు మేరకు తన చెల్లలు దర్గ సంధ్య (22) వృత్తి ప్రైవేటు ఉద్యోగి, తేది 28,12,2024 సమయం ఉదయం 11 గంటలకు తన చెల్లలు దర్గ సంధ్య కనబడటంలేదంటు పిర్యాదుచేశారు, వివరాలోకి వెలితే, తేది 27,12,2024 శుక్రవారం 2 గంటల సమయంలో తన చెల్లేలు ఎప్పటి మాదిరిగానే తను పనిచేస్తున్న విఆర్‌కే, కళశాలల గండిపేట్‌కి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి వెల్లి తిరిగి ఇంటికి రాలేదని, అన్నారు, వారి చెల్లెలి ఆచుకి కోసం చుట్టుపక్కల, ప్రాంతాల్లో బంధువులు, తెలిసిన వారిని, అడిగి వెతికినా ఎలాంటి ఆచూకి దొరకలేదు, తను పనిచేస్తున్న కాలేజిలో ఎంక్వేయిరి చేసిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రహించాడని ఇట్టి విషయంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

## నాయీబ్రాహ్మణ సేవాసంఘం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



నూతన అధ్యక్షుడికి నియామకపత్రాన్ని అందజేస్తున్న రోమియో రమేష్

**షాద్‌నగర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం తాలుకా అధ్యక్షుడు రోమియో రమేష్ పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడిగా సమ్మెట శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులుగా పి. ప్రకాష్, ఎలికట్ట శ్రీశైలం, మధురా పూర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా శ్రీరామ నరసింహ్మా, లావిష్ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ న్యాస్టైల్ యాదగిరి, కోశాధికారిగా మంచిరాల సురేష్, ప్రచార కార్యదర్శిగా కిషన్ నగర్ నరేష్, గంట్లవెల్లి రమేష్, కార్యదర్శులుగా బిక్షపతి, యం.మహేష్, దేవునిపల్లి రవి, సలహాదారులుగా యం.విశాల్, యం.మధు, యం. చెన్నయ్య, ఎలికట్ట జె.నర్సింహ్మా, అనిల్, జూకారం ఆంజనేయులు, షేరిగూడెం శ్రీనివాసులు, మంచిరాల వెంకటేష్, కిషన్‌నగర్ మహేష్, యం. ప్రవీణ్‌లతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు రోమియో రమేష్ తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పీవీఆర్



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ వెంచర్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మెట్ల పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో గురుస్వామి గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి, అన్నదానం కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని గురుస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య, మాజీ ఎంపీటీసీ వడ్డె చంద్రయ్య, కడల లక్ష్మయ్య, కడల పాండు, గురుస్వామి అనిల్ కుమార్ గౌడ్, గురుస్వామి కొడిచర్ల యాదగిరి, పల్లె నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్‌తో ఉత్పాదక సమావేశం

### విద్యారంగపై చర్చించిన దేవరాల రాకేష్, ఎబివిపి రాష్ట్ర టెక్నికల్ సెల్ కొ.కన్వినర్,

**మొయినాబాద్, డిసెంబర్ 28,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బీజి జాతీయ కమిషన్ చైర్మెన్‌తో ఉత్పాదక సమావేశం, బీసిల విద్యారంగాల కీలక సమస్యల పై చర్చిచండం జరిగిందని, దేవరాల రాకేష్, ఎబివిపి రాష్ట్ర టెక్నికల్ సెల్ కొ.కన్వినర్, శనివారం హైద్రాబాద్‌లోని జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలోని బీసి విద్యార్థులకు విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యల పట్ల కొన్ని విషయాల పై చర్చిచండం జరిగిందని, అదే విధంగా బీసీల అభివృదిని పెంపోందించే విధంగా, చర్యలు చేప్పటాలని, బిసీలు చేస్తున్నటువంటి ఉత్పాదకాన్ని పెంచాలని, కుల వృత్తుల పై ఆదారపడి పనిచేస్తున్న వారికి కొసం చేయుతను ఇచ్చేలా వారి ఉత్పాదకాన్ని పెంపోందించేలా చర్యలు చేప్పటాలని కోరారు, విద్యారంగంలో బీసీ విద్యార్దులు ఇంకా పై చదువులకు అన్ని విధాల బీసి సంక్షేమ సంఘం కృషిచేయాలని కోరారు, ఈ కార్యాక్రమంలో రాకేష్, తధితరులు పాల్గోన్నారు,

## ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపి ఈటల రాజేందర్



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఆరోగ్యకేంద్రం నూతన భవననిర్మాణ వనులను పరిశీలించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,పాల్గొన్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ, వైద్యులు,సిబ్బంది,నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో నూతనంగ నిర్మిస్తున్న ఆరోగ్యకేంద్రం నూతన భవన నిర్మాణ పనులను మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సందర్శించి పరిశీలించారు. శనివారం మేడ్చల్ జిల్లా ఓల్డ్ అల్వాల్‌లోని ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించి నిర్మాణ పనుల గురించి ఆరా తీసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలు ఆరోగ్య సేవలు పొందెలా త్వరగా సిద్ధం చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఆరోగ్యసేవలను పొందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి డివిజన్ డిప్యూటీ డిఎమ్‌అం డ్‌హెచ్‌ఓ డాక్టర్ శోభారాణి, పలువురు సంబంధిత అధికారులు,సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి డిసెంబర్ 28. ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలో చెన్నారం గ్రామపంచాయతీలో నిన్న రాత్రి 8 గంటల సమయంలో రత్నావత్ లక్ష్మణ్ నాయక్ మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 3000 రూపాయలను అందించారు మరియు ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి 3000మూడువేల రూపాయలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అమంగల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పిం చారు శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో నరేష్ రవి మహేష్ శ్రీను మహేష్ మైనార్టీ బాబా లచ్చిరాం కేశయా సంధ్య నాయక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.